# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 26.05.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,669.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:205

www.vishalabharati.com


# ఏం చేద్దాం డాడీ..



## ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన కేటీఆర్

- దాదాపు 2 గంటల పాటు సమావేశం.. కవిత లేఖే కీలకాంశం
- కాళేశ్వరం కమిషన్ నోటీసులు, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై కూడా చర్చ
- పార్టీ రజతోత్సవ సభపై తన అభిప్రాయాలు వివరిస్తూ కవిత లేఖ
- దేవుడి చుట్టూ దయ్యాలున్నాయన్న కవిత
- అంతర్గత విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే మంచిదన్న కేటీఆర్
- కవిత అంతర్గత లేఖ బహిర్గతంపై మీడియాలో చర్చ

*బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో వీరు దాదాపు 2 గంటల పాటు సమావేశమయ్యారు. కవిత లేఖతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కాళేశ్వరం నోటీసుల అంశంపైనా డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. కవిత లేఖ ఎపిసోడ్ తర్వాత తొలిసారి కేసీఆర్ ను కేటీఆర్ కలిశారు. కేసీఆర్ కుమార్తె, పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవల పార్టీ రజతోత్సవ సభపై తన అభిప్రాయాలు వివరిస్తూ రాసిన లేఖ, ఆ తరువాత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో కవిత అంశంతో పాటు, కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై కూడా చర్చించినట్లు సమాచారం.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇటీవల ఎమ్మెల్సీ కవిత అంతర్గతంగా లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఆ లేఖ బహిర్గతం కావడం, ఆ తరువాత కవిత మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ దేవుడని కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని, కోవర్టుల ను పక్కకు పెట్టి ముందుకెళ్తే పార్టీ బాగుపడుతుందని అంటూ వ్యాఖ్యానించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశం అయింది. అంతర్గతంగా రాసిన లేఖ బయటకు రావడం కుట్రపూరితమేనని, నాయకుడికి రాసిన లేఖ బహిర్గతమైందంటే దానికి వెనక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సి ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ, తమ పార్టీ అధినేతకు లేఖ రాయడమనేది తప్పేమీ కాదన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, పార్టీ అధినేతకు

..మిగతా 2 లో

## ఆస్తిత్వం కోసమే
# కవిత ఆరాటం

- వారికి ప్రజల అవసరాల కంటే కుటుంబ అవసరాలే ముఖ్యం
- కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో చెప్పాలి
- కవిత కాంగ్రెస్‌పై ఎనలేని ప్రేమను ప్రదర్శిస్తున్నారు
- కవిత సామాజిక తెలంగాణ నినాదం
- దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది
- రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం
- బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బయటకు వచ్చి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతారా అనే అంశంపై స్పష్టత రావాలని, ఆస్తిత్వం కోసమే కవిత ఆరాటమని, ఆమె చేసిన ప్రకటన ఆమెకు సంచలనం అయి ఉండొచ్చు, కానీ ప్రజలకు ఏం సంచలనం కాదని బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ అన్నారు. 'సముచిత ప్రాధాన్యమిస్తే సరే.. కాదంటే కొత్త పార్టీ అని కవిత చేసిన ప్రకటనపై ఎంపీ స్పందించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఢిల్లీ లో

..మిగతా 2 లో

## రోడ్డుమీదే బీజేపీ నేత
# శృంగారలీలలు

- ఢిల్లీ-ముంబై 8-లేన్ ఎక్స్‌ప్రెస్‌వేపై మహిళతో అసభ్యకర కార్యకలాపాలు
- ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్
- వీడియో వైరల్ .. ధాకడ్ ఫోన్ స్విచ్ఛాఫ్
- ఆయనపై 296, 285, 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మందసౌర్ జిల్లాకు చెందిన మనోహర్ లాల్ ధాకడ్ అనే వ్యక్తి పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తోంది. ఆయన రాత్రి ఢిల్లీముంబై 8లేన్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఓ మహిళతో కలిసి అసభ్యకర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో

..మిగతా 2 లో



## కవిత పార్టీ పెట్టడం అనేది ఊహాగానాలే

- బీఆర్ఎస్ ప్రజాస్వామ్య పార్టీ
- లేఖ కాకుండా వ్యక్తిగతంగా చెప్తే బాగుండు
- కేసీఆర్ ఆదేశాలను పాటిస్తాం
- కేటీఆర్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

..మిగతా 2 లో



## మరో మూడు రోజులు భారీ వర్షాలు

- విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నైరుతి రుతుపవనాలు దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు కొన్ని ప్రాంతాలకు, కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరి కొన్ని ప్రాంతాలు మిజోరాంలోని కొన్ని ప్రాంతాలు, మణిపూర్, నాగాలాండ్లోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని

..మిగతా 2 లో

## ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన
# జలదోపిడి మళ్లీ మొదలైంది

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి నష్టం
- 200 టీఎంసీల గోదావరి జలాలు తరలించుకుపోయే కుట్ర
- సాగునీటి అవసరాలు కాపాడటంలో ప్రభుత్వం విఫలం
- సమైక్య ఆంధ్రలో సీమాంధ్ర వల్ల తెలంగాణకు తీవ్రనష్టం
- స్వరాష్ట్రంలో కాంగ్రెస్ నేతల వల్ల తీవ్రనష్టం
- నిబంధనలు ఉల్లంఘిస్తున్నా చంద్రబాబు
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూస్తోందని, సాగునీటి అవసరాలు కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సమైక్య ఆంధ్రలో సీమాంధ్ర నాయకుల వల్ల తెలంగాణకు తీవ్రనష్టం జరిగిందని, స్వరాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల వల్ల తీవ్రనష్టం జరుగుతోందని, కాంగ్రెస్ నేతల రూపంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన జలదోపిడి

..మిగతా 2 లో

## కవిత లేఖలు బీజేపీ ప్రాధాన్యాన్ని పెంచుతున్నాయి

- కవిత డిప్రెషన్‌లో లేఖలు విడుదల
- కవిత తండ్రి చాటు బిడ్డగా లీడర్
- కానీ ఆమె డైరెక్ట్ లీడర్ కాదు
- ఆ లేఖలతో కాంగ్రెస్‌కు ఇబ్బందేమీ లేదు
- కేసీఆర్‌ను జీవ సమాధి చేసే ప్రయత్నం
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆమె చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అయితే, కవిత లేఖపై తాజాగా, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. కవిత డిప్రెషన్‌లో లేఖలు విడుదల చేసిందన్నారు. కవిత లేఖలతో కాంగ్రెస్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదన్న జగ్గారెడ్డి.. కవిత చర్యలు బీజేపీ ప్రాధాన్యాన్ని పెంచుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ను చంపడం, బతికించుకోవడం వాళ్ళ వ్యక్తిగతమని,

..మిగతా 3 లో

## మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలు
# విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

- సీనియర్ ఐపీఎస్ అధికారుల ఆధ్వర్యంలో విచారణ
- మిస్ వరల్డ్ కంటెస్టెంట్లను అడిగి పోటీల నిర్వహణ తీరు
- ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అడిగి తెలుసుకోనున్నారు
- మిల్లా మాగీ పాల్గొన్న డిన్నర్లో ఎవరెవరు పాల్గొన్నారు
- ఆరోజు ఆమెతో కూర్చున్న వారి వివరాల వంటి వాటితో పాటు పూర్తి వివరాలను సేకరణ
- సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఏప్పటికప్పుడు పర్యవేక్షణ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మిస్ వరల్డ్ 2025 పోటీలపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. సీనియర్ ఐపీఎస్ అధికారిణి షికా గోయల్, రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయి శ్రీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టింది. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లను అడిగి పోటీల నిర్వహణ తీరు, ఏమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా, మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణల్లో ఏ మేరకు నిజం ఉందన్న వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. వీడియోలను సైతం రికార్డు చేస్తుండటం గమనార్హం. దేశ పరువు, ప్రతిష్టకు సంబంధించిన అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఏప్పటికప్పుడు విచారణ వివరాలను అడిగి తెలుసుకుంటున్నట్టు సమాచారం. కంటెస్టెంట్లతో పాటు మిస్ వరల్డ్ సీఈఓ

..మిగతా 2 లో



## మహిళపై గ్యాంగ్ రేప్

- మధ్యప్రదేశ్ లో నిర్భయ తరహా ఘటన
- ప్రైవేట్ భాగాల్లో ఇనుప రాడ్
- బయటకొచ్చేసిన గర్భాశయం
- బాధితురాలి శరీరంపై చాలా చోట్ల తీవ్రమైన గాయాల గుర్తులు
- ఉదంతాన్ని చెప్పతూ తుదిశ్వాస విడిచిన బాధితురాలు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం, 26.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఏం చేద్దాం డాడీ..

తరువాయి భాగం

సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చని వివరించారు. అంతర్గత విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే మంచిదన్నారు. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారని సమయం వచ్చినప్పుడు వారంతట వారే బయటపడతారు కేటీఆర్ అన్నారు. మరోవైపు కేసీఆర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. కేసీఆర్ వచ్చే నెల 5న, హరీశ్‌రావు వచ్చే నెల 6న, ఈటల రాజేందర్ వచ్చే నెల 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్, కేటీఆర్ భేటీ అయినట్లు సమాచారం. జూన్ 1న అమెరికాలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు కేటీఆర్ ఈ నెల 28న వెళ్లనున్నారు. ఈలోగా పార్టీ పరంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణపై కార్యాచరణ రూపొందించేందుకు వీలుగా కేసీఆర్‌తో ఆయన చర్చించే అవకాశం ఉంది.

## ఆస్తిత్వం కోసమే
# కవిత ఆరాటం

తరువాయి భాగం

మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద కవిత బాణాలు సంధిస్తున్నారని లక్ష్మణ్ అన్నారు. ప్రజల అవసరాల కంటే కుటుంబ అవసరాలే ముఖ్యమనే తీరులో వైఎస్, కేసీఆర్ ఫ్యామిలీలు రచ్చకెక్కాయని, అన్నల మీదకు చెల్లెళ్లలను ఉసిగొల్పడంలో కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషిస్తోందని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పై తీవ్ర అసంతృప్తి ఉందని, అప్పుల ఊబిలో ఉందని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి బీద అరుపులు అరుస్తూ ప్రజల దృష్టి మారాల్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ వెలిగిపోతుందని, ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయని.. కవిత, కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించమని చెప్పకనే చెప్పారన్నారు. కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కవిత చెప్పాలని, కేటీఆర్ ఆధిపత్యాన్ని సవాల్ చేయడంగానే చూస్తున్నామని, మూడో వ్యక్తి ప్రమేయంలేని లేఖను ఎవరు లీక్ చేసారో చెప్పాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కవిత కాంగ్రెస్‌పై ఎనలేని ప్రేమను ప్రదర్శిస్తున్నారని, సామాజిక తెలంగాణ అంటూ కవిత మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కవితకు బీసీలు ఎందుకు గుర్తుకు లేరో ముందు సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ అవసరాల కోసమే బీసీ, సామాజిక తెలంగాణ అంశాన్ని ఎత్తుకున్నారని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఉన్న వ్యతిరేకతతో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రాలు సహకరిస్తే ఉదారంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, చర్లపల్లి టెర్మినాల్ బాధ్యత రాష్ట్రానిదేనని, భూములు కేటాయించలేదని అన్నారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని, సంస్థాగత అంశాల వల్లే బీజేపీ అధ్యక్షుల ప్రకటన ఆలస్యం అవుతుందని ఎంపీ లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## రోడ్డుమీదే బీజేపీ నేత
# శృంగారలీలలు

తరువాయి భాగం

సీసీటీవీలో రికార్డు కావడంతో. అదికాస్త సోషల్ మీడియాలో లీక్ అయింది. దీనితో వెంటనే అది వైరల్ కావడంతో వివాదం రేగింది. వివాదాస్పద వీడియోలో ధాకడ్ ఒక తెల్ల బాలెనో కారు (MP14CC4782) వద్ద మహిళతో అభ్యంతరకరంగా ప్రవర్తిస్తున్నట్లు కనిపించింది. కారు నంబర్ ఆధారంగా ఆ వాహనం మనోహర్ లాల్ ధాకడ్ పేరుతోనే నమోదు అయిందని గుర్తించారు అధికారులు. వీడియో వైరల్ అయిన తరువాత ధాకడ్ తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే, ఈ ఘటనపై మందసౌర్ జిల్లా భాన్‌పురా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఆయనపై 296, 285, 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా అతనితో ఉన్న మహిళను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ వివాదంపై బీజేపీ కూడా స్పందించింది. మనోహర్ లాల్ ధాకడ్ పార్టీకి చెందినవాడన్న ప్రచారాన్ని ఖండించారు. మందసౌర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ దీక్షిత్ మాట్లాడుతూ.. ధాకడ్ బీజేపీ నేత కాదు. ఆయన కేవలం ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వం తీసుకున్నవాడై ఉండవచ్చు.. కానీ, ఆయనకు ఎటువంటి పదవి లేదని స్పష్టం చేశారు. ఇది ఇలా ఉండగా.. మనోహర్ లాల్ ధాకడ్ భార్య మాత్రం బీజేపీ మద్దతుతో జిల్లా పంచాయతీ 8వ వార్డుకు ఎన్నికైన సభ్యురాలు అని సమాచారం. ఈ నేపథ్యంలో బీజేపీ ఆయనపై పార్టీ పరంగా స్పష్టమైన దూరం పాటిస్తోంది. ఈ ఘటన నేపథ్యంలో ధాకడ్ మహాసభ యువ సంఘం కూడా స్పందించింది. సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న మనోహర్ లాల్ ధాకడ్‌ను తక్షణమే పదవి నుండి తొలగించినట్టు ప్రకటించింది. ఈ నిర్ణయం సంస్థ అధ్యక్షుడు డాక్టర్ అర్జున్ ధాకడ్ తీసుకున్నారు. ఈ వివాదం తమ సంస్థను దెబ్బతీయకూడదనే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ధాకడ్ సంబంధించిన సమాచారం కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



## మరో మూడు రోజులు భారీ వర్షాలు

తరువాయి భాగం

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరట్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక వద్ద ఉన్న అల్పపీడనం ఆదివారం ఐఎస్టీ వద్ద కొనసాగుతోందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇది రాబోయే 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపునకు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. రాగల మూడు రోజులు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని, అలాగే ఈదురుగాలులలో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర సంచాలకులు వివరించారు.

శనివారం ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్లో పలుచోట్ల వర్షం కురిసింది. శేరిలింగంపల్లిలో మొదలైన వాన మియాపూర్, చందానగర్ లింగంపల్లి, గచ్చిబౌలి ప్రాంతాలకు విస్తరించింది. ఇటు యూసఫ్ గూడా, ఎస్సార్ పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బోరబండ, సనత్ నగర్ పరిసర ప్రాంతాల్లోనూ జోరు వాన పడుతోంది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, బొల్లారం, ప్యారడైజ్, చిలకలగూడ, బేగంపేట, లిబర్టీ, నాంపల్లి, హయత్నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లోనూ వాన పడింది. భారీ వర్షం పడటంతో నగరంలో చాలాచోట్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. జోరు వాన కురుస్తుండటంతో రహదారులు అన్నీ చెరువులను తలపించాయి. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. కేవలం హైదరాబాద్లోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయాయి. గూడా, ఎస్సార్ పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బోరబండ, సనత్ నగర్ పరిసర ప్రాంతాల్లోనూ జోరు వాన పడుతోంది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, బొల్లారం, ప్యారడైజ్, చిలకలగూడ, బేగంపేట, లిబర్టీ, నాంపల్లి, హయత్నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లోనూ వాన పడింది. భారీ వర్షం పడటంతో నగరంలో చాలాచోట్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. జోరు వాన కురుస్తుండటంతో రహదారులు అన్నీ చెరువులను తలపించాయి. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. కేవలం హైదరాబాద్లోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా వర్షం కురిసింది.

## ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన
# జలదోపిడి మళ్లీ మొదలైంది



తరువాయి భాగం

కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదలైందని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని, గోదావరిబనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టమని, 200 టీఎంసీల గోదావరి జలాలు తరలించుకుపోయే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సముద్రంలో కలిసే నీళ్లు తీసుకుపోతే తప్పేందని మాట్లాడుతున్నారని, నదీ పరివాహక ప్రాంతాల్లోని అన్ని రాష్ట్రాలు ఒప్పుకోవాలని, అపెక్స్ కౌన్సిల్‌లో అనుమతి తీసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరిపై ప్రాజెక్టులు కడితే ఎందుకు మోకాలు అడ్డుపెట్టారని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు రద్దు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి ఎందుకు లేఖలు రాశారని, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వవద్దని కేంద్రానికి ఎందుకు లేఖలు రాశారని ప్రశ్నించారు. కాళేశ్వరానికి అన్ని అనుమతులు వచ్చిన తర్వాత టీడీపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని అన్నారు.

కాళేశ్వం కొత్త ప్రాజెక్టు కాదని, ప్రాణహితకు కొనసాగింపేనని కేంద్రం అనుమతులు ఇచ్చిందని అన్నారు. కేంద్రం జుట్టు తన చేతిలో ఉందని చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. గోదావరిబనకచర్లకు ఒక్క అనుమతి లేకుండానే ఏపీ ముందుకెళ్తోందని, రాత్రికిరాత్రి ప్రాజెక్టుకు రూపకల్పనచేసి టెండర్లు పిలిచి ముందుకెళ్తున్నారని అన్నారు. పాలమూరు, భక్త రామదాసు, డిండి ప్రాజెక్టులపై చంద్రబాబు కేంద్రం, గ్రీన్‌ట్రైబ్యునల్, సీడబ్ల్యూసీకి లేఖలు రాశారని, హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేసి మోకాలు అడ్డంపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాలమూరు, కాళేశ్వరం పాత ప్రాజెక్టులేనని, ఉమ్మడి ఏపీలో ప్రారంభించినవేనని గుర్తు చేశారు. గోదావరిబనకచర్ల కొత్త ప్రాజెక్టు నిబంధనలు ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తోందని, ఇంత జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండుసున్నాపెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడం లేదని సీఎం అసెంబ్లీలోనే చెప్పారని గుర్తు చేశారు.

ఏ అనుమతులు లేని గోదావరిబనకచర్లను ఈ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవట్లేదని ప్రశ్నించారు. నీతి ఆయోగ్ సమావేశంలో రేవంత్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంయజ్‌కు బాధ్యత లేదా? నిలదీశారు. కేంద్రం అనుమతిస్తుంటే కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మౌనంగా ఎందుకు ఉంటున్నారని అడిగారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరిబనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, గోదావరిబనకచర్లపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కోరారు.

## మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలు
# విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

తరువాయి భాగం

జూలియా మోర్లీ, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ నుంచి సైతం పోటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లా మాగీ పాల్గొన్న డిన్నర్లో ఎవరెవరు పాల్గొన్నారు, ఆరోజు ఆమెతో కూర్చున్న వారి వివరాల వంటి వాటితో పాటు పూర్తి వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. మిస్ ఇంగ్లండ్ కేవలం 8 రోజులు మాత్రమే ఇక్కడ ఉన్నారని, ఆమె ఆరోపణల నేపథ్యంలో కంటెస్టెంట్లతో మాట్లాడామని, ఎక్కడ తమకు ఇబ్బంది ఎదురుకాలేదని కంటెస్టెంట్ల చెప్పారని అన్నారు. చౌమహాల్లా ప్యాలెస్ విందులో మిస్ ఇంగ్లండ్, మిస్ వేల్స్ ఒకే టేబుల్ వద్ద ఉన్నారని, అక్కడ ఎవరూ తమతో తప్పుగా ప్రవర్తించలేదని మిస్ వేల్స్ చెప్పారని, ఎక్కువ మంది సెల్ఫీల అడగడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారని పేర్కొన్నారు. మిస్ ఇంగ్లండ్ కూర్చున్న దగ్గర ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి కుటుంబంతో ఉన్నారని, ఆ సీనియర్ ఐఏఎస్ గురించి అందరికి తెలుసని, అలాంటి వ్యక్తి కాదని తెలిపారు. ఆరోపణలపై నిర్వాహకులు యూకేలో విచారణ జరుపుతున్నారని, మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై వార్త రాసిన టాబ్లెయిడ్‌కి ప్రాధాన్యత లేదని, ఈ నెల 31న జరిగే ఫైనల్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌లో ఉన్న టైంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యాని మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణపై గౌరవం పెరిగిందని, అతిథ్యం బాగుందని మెచ్చుకుంటూనే తాము పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదని, ఇవేం పోటీలని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి అర్థాంతరంగా వైదొలిగిన ఆమె ఇంగ్లాండ్ చేరిన తరువాత చేసిన ఈ వ్యాఖ్యల్ని బ్రిటిష్ మీడియా ప్రచురించింది. ఈ కథనాలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ఖండించారు. ఆ వాదనలు నిరాధారమైనవని తెలిపారు.

# మహిళపై గ్యాంగ్ రేప్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మధ్యప్రదేశ్లో నిర్భయ తరహా ఘటన జరిగింది. ఓ మహిళపై సామూహిక అత్యాచారం పాల్పడ్డారు కామాంధులు. అనంతరం ఆమె ప్రైవేట్ భాగాల్లోకి ఇనుప రాడ్ను చొప్పించారు. దీంతో గర్భాశయం బయటకొచ్చి బాధితురాలు మరణించింది. ఈ ఘటనలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఖాండ్వా జిల్లాలోని ఓ గ్రామంలో శుక్రవారం ఒక వివాహ కార్యక్రమం జరిగింది. ఈ పెళ్లికి స్థానికులతో పాటు, సమీప గ్రామ ప్రజలు కూడా హాజరయ్యారు. బాధితురాలు కూడా తన తన కుటుంబంతో కలిసి వివాహానికి హాజరైంది. కానీ అకస్మాత్తుగా శుక్రవారం రాత్రి అదృశ్యమైంది. మరుసటి రోజు (శనివారం) ఉదయం గ్రామంలోని ఒక ఇంటి వెనుక బాధితురాలి పడి ఉండటాన్ని కొందరు మహిళలు గమనించారు. వెంటనే బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మహిళ ఇద్దరు కుమారులు ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. తనపై జరిగిన ఉదంతాన్ని చెప్పేలోపే బాధితురాలు తుదిశ్వాస విడిచింది.

బాధితురాలి శరీరంపై చాలా చోట్ల తీవ్రమైన గాయాల గుర్తులు ఉన్నాయి. ప్రైవేట్ పార్ట్ నుంచి రక్తం కారుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం పరీక్షల కోసం ఖల్వా ఆసుపత్రికి తరలించినప్పుడు, గర్భాశయం కూడా బయటకు వచ్చిందని వైద్యులు తేల్చారు. ఎవరో మహిళ ప్రైవేట్ భాగాల్లో ఇనుప రాడ్డు చొప్పించి బయటకు తీసినట్లు వెల్లడైంది. దీంతో అధిక రక్తస్రావం కారణంగా మహిళ మరణించినట్లు తేలింది. మహిళ మరణం తర్వాత ఆమె కుటుంబ సభ్యులు శనివారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రోష్ని చౌకి ఇన్ ఛార్జ్ ఎస్ఐ సుసా పార్టే ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ క్రమంలో నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరూ బాధితురాలి గ్రామానికి చెందినవారేనని పోలీసులు గుర్తించారు. నిందితులిద్దరూ మద్యం తాగి ఉన్నట్లు తెలిపారు. మహిళ మృతదేహాన్ని శనివారం రాత్రి పోస్టుమార్టం పరీక్షల కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆమెపై దారుణంగా అత్యాచారం జరిగిందని పోస్ట్ మార్టం పరీక్షల్లో వెల్లడైంది. మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె ప్రైవేట్ భాగాలపై గాయాల గుర్తులు ఉన్నాయి. ఈ కేసులో సామూహిక అత్యాచారం, హత్యకు సంబంధించిన రెండు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాం" అని అదనపు పోలీసు సూపరింటెండెంట్ రాజేశ్ రఘువంశీ తెలిపారు.

# కవిత పార్టీ పెట్టడం అనేది ఊహాగానాలే

- **బీఆర్ఎస్ ప్రజాస్వామ్య పార్టీ**
- **లేఖ కాకుండా వ్యక్తిగతంగా చెప్తే బాగుండు**
- **కేసీఆర్ ఆదేశాలను పాటిస్తాం**
- **కేటీఆర్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ ప్రజాస్వామ్య పార్టీ, ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలియజేయవచ్చు. కేసీఆర్ తమ నాయకుడు ఆయన ఆదేశాలను పాటిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ శివారు 20వ డివిజన్ ఆరపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌కు రాసిన లేఖపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత తమ అభిప్రాయాన్ని బహిరంగ లేఖ రాయడం కాకుండా కేసీఆర్‌కు వ్యక్తిగతంగా విషయాలను చెప్పి ఉంటే బాగుండేదన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. కవిత పార్టీ పెట్టడం అనేది ఊహాగానాలే అని కొట్టి పడేశారు. ఎన్నారైల ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన అమెరికాలోని డల్లాస్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పాడి కౌశిక్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరవుతున్నట్లు తెలిపారు. అమెరికాలో ఎన్నారైల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యేలందరూ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 31వ తేదీన న్యూయార్క్‌లో బీఆర్ఎస్ ప్రిలిమినరీ సమావేశం ఉంటుందని సుమారు 12 రోజుల పాటు పర్యటన ఉంటుందని తెలిపారు.

**అభివృద్ధి పనులకు భూమి పూజ**

కరీంనగర్ పట్టణంలోని 20వ డివిజన్‌లో స్మశానవాటిక నిర్మాణానికి 15వ ఫైనాన్స్ నిధుల నుంచి సుమారు 49.50లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు, ఆరపల్లి నుంచి రాణిపూర్, నగునూర్ దుర్గామాత ఆలయానికి వెళ్లే దారిలో సాధారణ నిధుల ద్వారా సుమారు 12లక్షల రూపాయలు వెచ్చించి కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్‌లు తుల బాలయ్య, జంగిలి సాగర్, జంగిలి ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేడీ నుంచి తేజ్‌ప్రతాప్ యాదవ్ బహిష్కరణ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆర్జేడీ నుంచి తేజ్‌ప్రతాప్ యాదవ్ బహిష్కరణకు గురయ్యారు. పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్‌ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరించారు అధినేత లాలూప్రసాద్ యాదవ్. పార్టీతో పాటు కుటుంబం నుంచీ బహిష్కరించినట్లు ఎక్స్‌లో లాలూ పోస్ట్ చేశారు. ప్రవర్తన, బాధ్యతారహిత వైఖరి వల్లే తొలగించానని తెలిపారు. తేజ్‌ప్రతాప్ ప్రవర్తన తమ కుటుంబ సంప్రదాయాలకు సరిపోలడం లేదని పేర్కొన్నారు. ఇకపై తేజ్‌ప్రతాప్‌కు పార్టీలో, కుటుంబంలో ఎలాంటి పాత్ర ఉండదని స్పష్టం చేశారు. వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించడం వల్ల సామాజిక న్యాయం కోసం మన సమష్టి పోరాటాన్ని బలహీనపరుస్తుంది. పెద్ద కొడుకు తేజ్ ప్రతాప్ కార్యకలాపాలు, ప్రవర్తన మా కుటుంబ విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా లేవు. అందువల్ల పార్టీ, కుటుంబం నుంచి తొలగిస్తున్నాను. ఇక నుంచి తేజ్ ప్రతాప్కు పార్టీ, కుటుంబంలో ఎలాంటి పాత్ర ఉండదు. 6 సంవత్సరాలపాటు బహిష్కరిస్తున్న. అతడితో సంబంధాలు కలిగి ఉన్న వారందరూ వారి సొంత నిర్ణయాలు తీసుకోవాలి" అంటూ పోస్ట్ చేశారు లాలూ ప్రసాద్ యాదవ్. తేజ్ ప్రతాప్ను బహిష్కరించిన విషయంపై లాలూ మరో కుమారుడు తేజస్వీ యాదవ్ స్పందించారు. "మేం ఇలాంటి వాటిని సహించలేం. బిహార్ ప్రజలకు అంకితభావంతో ఉన్నాం. నా అన్నయ్య గురించి అయితే, రాజకీయ జీవితం వ్యక్తిగత జీవితం భిన్నంగా ఉంటాయి. ఆయనకు తన వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే హక్కు ఉంది. ఆయన పెద్దవాడు. నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛగలవాడు. ఆ విషయంపై మా పార్టీ అధినేత లాలూ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆయన నిర్ణయాలను ప్రశ్నించం" అని తేజస్వీ తెలిపారు. తేజ్ ప్రతాప్ యాదవ్ ఫేస్బుక్లో శనివారం ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. ఆయన ఓ మహిళతో ఉన్న ఫొటో ఉంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు రాసి ఉండగా, ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆయన స్పందించారు. తన సోషల్ మీడియా అకౌంట్స్ను ఎవరో హ్యాక్ చేశారని తెలిపారు. తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఎవరో ఇలాంటి పోస్టు చేశారని ఆరోపించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
26.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కవిత లేఖలు బీజేపీ ప్రాధాన్యాన్ని పెంచుతున్నాయి

**తరువాయి భాగం:** కవిత లేఖ వల్ల బీఆర్ఎస్ ఓటు బ్యాంకు డిస్టర్బ్ అయిందని చెప్పుకొచ్చారు. కవిత వల్ల ఆ పార్టీ క్యాడర్ లీడర్స్ బీజేపీకి వెళ్ళే ఛాన్స్ ఉందన్నారు. కవిత తండ్రి చాటు బిడ్డగా లీడర్ అయిందని, కవిత డైరెక్ట్ లీడర్ కాదు... రాజకీయంగా బలవంతురాలు కాదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంలో, పార్టీలో లేఖ కలకలం రేగిందన్నారు. ఏ రాజకీయ పార్టీలోనైనా అంతర్గత అంశాలు ఉంటాయన్నా జగ్గారెడ్డి.. కేసీఆర్ దేవుడు అంటూనే ఆయన్ని జీవ సమాధి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన కోణంలోనే కేసీఆర్‌కు ప్రజలు పట్టం కట్టారని, తర్వాత.. అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.ఏ చరిత్ర చూసుకున్నా కొడుకే వారసుడన్నారు. BRS కార్యకర్తలను కన్ఫ్యూజ్ చేసి బీజేపీ బలం పెంచుతున్నారని కామెంట్స్ చేశారు. కవిత రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపించదని, కేసీఆర్ కూతురు కాబట్టే కవిత ఎపిసోడ్‌పై మీడియాకి ఆసక్తి అని స్పష్టం చేశారు. కవిత లేఖలు బీజేపీకే లాభమని వివరించారు.



## డెడ్ లైన్ ప్రకటించి మనషులను చంపడం ఏమిటి ?

- ముస్లిం, హిందువుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారు
- ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి
- న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కే.గోవర్ధన్

**సూర్యాపేట, విశాలభారతి:**
దేశంలో మోడీ ,అమిత్ షా ల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టుటకు అటవీ సంపదకు రక్షణగా ఉన్నటువంటి ఆదివాసీలను, మావోయిస్టులను అత్యంత క్రూరంగా హత్యాకాండను సృష్టిస్తున్నారని, దేశానికి సరిహద్దున ఉండి , భద్రత కల్పించాల్సిన భద్రత దళాలు స్వంత దేశంలోని దేశ ప్రజలపై యుద్ధం చేయడం తీవ్రంగా వ్యతిరేకించాలని, పహల్గామ్ లో సైనిక వేషధారణలో వచ్చి పర్యాటకులను 22 నిమిషాలలో అత్యంత క్రూరంగా 26 మందిని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని దీనిని ఖండిస్తున్నామని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కే. గోవర్ధన్ అన్నారు. నక్సల్ బరి 58వ పోరాట దినోత్సవం సందర్భంగా సిపిఐ (ఎమ్ .ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జలగం జనార్దన్ (జెన్ను సార్) నాలుగో వర్ధంతి స్మారక ఉపన్యాసంను " జమ్ము కాశ్మీర్ సమస్య, ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు, ఆదివాసీలపై చేస్తున్న కేంద్ర ప్రభుత్వ యుద్ధాన్ని" వ్యతిరేకిస్తూ ఆదివారం స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు జిల్లా స్థాయి సభ ను పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఆఫీస్ ముందు జెన్ను సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. గోవర్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాశ్మీర్ సమస్య పరిష్కారం కానంత కాలం పాకిస్తాన్ ,భారతదేశాల మధ్యన సంఘర్షణ యుద్ధాలు కొనసాగుతూనే ఉంటాయని, సామ్రాజ్యవాద దేశాలు తమ ఆయుధ వ్యాపారం కోసం యుద్ధాలను ప్రోత్సహిస్తూ రెండు దేశాల ప్రజలను మానవ హననం చేస్తున్నారని, పర్యాటక కేంద్రమైన కాశ్మీర్ కు కుంకుమ పువ్వు, యాపిల్స్ దేశవ్యాప్తంగానే కాకుండా విదేశాలలో కూడా డిమాండ్ ఉన్నదని తెలిపారు. అటవీ సంపద పై ఆదివాసులకు హక్కు లేకుండా కార్పొరేట్లకు అప్పగించడానికి యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, ప్రముఖ అడ్వకేట్ కే. ధర్మార్జున్, ఎల్. భద్రయ్య, పేద ప్రజల డాక్టర్ రంగారెడ్డి, జన్ను జీవిత సహచరిని కలక్కా, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు , ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. లక్ష్మయ్య, బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయగిరి ,కంచనపల్లి సైదులు, పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, వెంకట యాదవ్, రామ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నెలవుగా మారిన హుజూరాబాద్

- హుజూరాబాద్ లో వరుస ప్రమాదాలు
- నిత్యం ప్రమాదాలు భయపడుతున్న స్థానికులు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం
- ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- చొరవ తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికుల విజ్ఞప్తి

**విశాలభారతి,హుజూరాబాద్ :**
వరంగల్ నుండి హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ వెళ్ళు ప్రధాన రహదారి నిత్యం ప్రమాదాలకు గురవుతుంది.హుజూరాబాద్ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల కూడలి ప్రమాదాలకు కేరాఫ్ గా నిలుస్తుంది.నిత్యం ఏదో ఒక ప్రమాదం సంభవించి గాయాలపాలౌతున్నారు. వరంగల్ నుండి హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ వెళ్లే ఈ రహదారి రద్దీగా ఉండడంతో హుజూరాబాద్ లోని చాలా చోట్ల ప్రమాదాలకు దారితీస్తుంది .ఈ రహదారి ప్రధాన రహదారి కావడంతో కరీంనగర్ నుండి వరంగల్ కు, వరంగల్ నుండి కరీంనగర్ కు అతివేగంతో వేలాది అతి భారీ వాహనాలు ఓవర్ లోడ్ తో వెళ్తుండడం, ఫోర్ వీలర్ వెహికిల్స్, టూ వీలర్ వెహికిల్స్ కూడా ఓవర్ స్పీడ్ తో రాష్ డ్రైవింగ్ చేస్తుండడంతో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి.దీంతో అటువైపుగా వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

**ప్రమాదాలకు నెలవుగా మారిన హుజూరాబాద్...**
ప్రధాన రహదారి కావడంతో హుజూరాబాద్ పట్టణంలో చౌరస్తాతో పాటుగా చాలా చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.హుజూరాబాద్ చౌరస్తాలో ఇటీవలే బైక్ ని, టిప్పర్ లారీ ఢీ కొట్టిన ఘటనలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంఘటన స్థానికులతో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల వారిని కలచివేసింది. ఇలాంటి ప్రమాదాలు చాలానే జరిగాయి. సైదపూర్ క్రాస్ లో కార్ యాక్సిడెంట్ తోపాటు మున్సిపల్ కార్మికురాలి ఇన్సిడెంట్ ఇలా చాలా వరకు ప్రమాదాలు ఎన్నో జరిగాయి. హుజూరాబాద్ డిపో క్రాస్, జమ్మికుంట మెయిన్ రోడ్, పరకాల క్రాస్ ఏరియాలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.ఎక్కడ కూడా స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం ఈ ప్రమాదాలకు ఒకింత కారణం.వరంగల్ నుండి కరీంనగర్ ప్రధాన రహదారి కావడంతో లారీలు,ఆర్టీసీ బస్సులు,ఇతర వాహనాలు వేల సంఖ్యలో వెళ్తుంటాయి. ఇటు హుజూరాబాద్ మీదుగానే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కలుపుతూ... హుస్నాబాద్ పరిధిలోని వివిధ మండలాల గ్రామాల ప్రజలు హుజూరాబాద్ కు వెళ్తారు.ఇటు జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు నిత్యం వంద సంఖ్యలో ప్రజలు వారి వారి అవసరాల రీత్యా వస్తుంటారు.పరకాల, హనుమకొండ జిల్లాలోని కమలపూర్, ఎల్కతుర్తి ఇలా చుట్టుపక్కల మండలాలల, గ్రామాల ప్రజలు హుజూరాబాద్ కేంద్రంగానే తమ పనుల నిమిత్తం ప్రయాణాలు సాగిస్తారు.ఇలా నిత్యం రద్దీగా ఉండే హుజూరాబాద్ ప్రాంతం ప్రమాదాలకు నెలవుగా మారడంతో ప్రజలు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు.

**ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి...**
వరుస ప్రమాదాల దృష్ట్యా హుజూరాబాద్ రోడ్డు పై ప్రయాణించాలంటే స్థానిక ప్రజలు జంకుతున్నారు.
రోడ్డు పైకి వస్తే ఎప్పుడు అటునుంచి ఏ ప్రమాదం వస్తుందో తెలియని పరిస్థితి. ఉదయం పారిశుధ్య కార్మికులు రోడ్డు పైకి వచ్చి పనిచేయడానికి భయపడుతున్నారు. హుజూరాబాద్ కూడలి ప్రాంతం ఇరుగ్గా ఉండడంతో జమ్మికుంట నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు, లారీలతో, ఇతరత్రా వాహనాలతో రోడ్డు మొత్తం నిండిపోయి బస్టాండ్ నుండి వచ్చే ఆర్టీసీ బస్సులతో కరీంనగర్, వరంగల్ ప్రధాన రహదారి మొత్తం ట్రాఫిక్ జామ్ అవుతుంది.కరీంనగర్ నుండి వచ్చు బస్సులు బస్టాండ్ ప్రాంగణం లోపలికి వెళ్ళు క్రమంలోనే ఆటోలు, టూ వీలర్ వాహనాలు ఉండడంతో ఆ ప్రాంతం మొత్తం రద్దీగా మరి ప్రమాదాలకు మరింతగా అసౌకర్యం అవుతుంది. ఇటీవలే బస్టాండ్ ప్రాంగణం నుండి ఆర్టీసీ బస్సు బయటకు వెళ్ళే సమయంలో కరీంనగర్ నుంచి వచ్చే గ్రానైట్ లారీ, బస్సు వెనుక భాగాన్ని ఢీ కొట్టడంతో బస్సు వెనుక భాగం నుజ్జునుజ్జు అయింది.ఈ క్రమంలో ప్రయాణికులకు ఏమి జరగకపోవడంతో బస్సులో ఉన్నవారంతా ఊపిరి పీల్చుకున్నారు.ఇలా ప్రమాదాలు ఎన్నో జరిగిన సంఘటనలు ఉన్నాయి.హుజూరాబాద్ పట్టణంలోని ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ చౌరస్తాతో పాటుగా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చు. సిగ్నల్స్ తో పాటుగా పలుచోట్ల స్పీడ్ బ్రేకర్స్ కూడా ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. నిత్యం ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని స్థానిక మంత్రి,నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆర్ & బి అధికారులు, పోలీసులు, మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పట్టణ ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.



హుజూరాబాద్ కూడలి లో ట్రాఫిక్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలుచోట్ల యాక్సిడెంట్లు జరిగి గాయాలపాలై ఆస్పత్రిపాలైన ఘటనలు చూశాం. కొన్ని సందర్భాల్లో మృత్యువాత చెంది వారి కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితులను కూడా ఉన్నాయి. వెంటనే హుజూరాబాద్ లో ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి.ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

**కూతాటి రాణా ప్రతాప్**
**పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి. ( హుజూరాబాద్ )**



రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత నాయకులు, అధికారుల పై ఉంది. హుజూరాబాద్ లో ఇటీవల ప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయి. వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలనిపరిష్కార మార్గం చూపాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ జిల్లా కమిటీ తరపున కోరుతున్నాం.

**బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు**
**చిలుకమర్రి శ్రీనివాస్ ( హుజూరాబాద్ )**



## మన్‌కీ బాత్ తో ప్రధాని ప్రజలకు చేరువ

- ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు
- ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదు
- గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించడంపై మహిళలకు శిక్షణ
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ ద్వారా ప్రజలకు చాలా అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని అన్నారు. ప్రధాని మోదీ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని చెప్పారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. మన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సనత్‌నగర్‌లోని లింగయ్య నగర్‌లో స్థానికులతో కలసి కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమం వీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించడంపై మహిళలకు శిక్షణ ఇచ్చామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. వారు వ్యవసాయానికి సంబంధించిన వివిధ పనుల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గాంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన ఘటనలో 26మంది అమాయకులైన మన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సైనికులు పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపి నాశనం చేశారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో దేశవ్యాప్తంగా తీరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉగ్ర దాడులను సమర్థంగా ఎదుర్కోవడంలో మన సైనికులు ముందున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.
మరోవైపు ప్రధాని మోదీ ఆదివారం జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణలోని డ్రోన్‌దీదీలను ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లాలో మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ తీసుకున్నారని చెప్పారు. పండ్ల తోటలపై పురుగు మందులు వాడటానికి డ్రోన్లను వినియోగించారని తెలిపారు. ఈ క్రమంలో డ్రోన్ దీదీలను స్కై వారియర్స్‌గా ప్రధాని మోదీ అభివర్ణించారు.



## టీడబ్ల్యూజేయూ సభకు జర్నలిస్టులు తరలిరావాలి

- జిల్లా అధ్యక్షుడు మస్కపూరి సుధాకర్

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
జర్నలిస్టు ఫోరం ఆవిష్కరించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 31న హైదరాబాద్లో జరిగే సభకు పాత్రికేయులు భారీగా తరలిరావాలని టీడబ్ల్యుజేయూ (హెచ్ 143) జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్షం రాజుకుమార్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్నారాయణలు కోరారు. 25 వసంతాల పోస్టర్ను ఎల్కతుర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆవిర్భవించి 25వ వసంతంలోకి అడుగు పెడుతుందని, ఇందులో భాగంగా హైదరాబాద్ జలవిహార్ సమావేశంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే అల్లం నారాయణ ఆధ్వర్యంలో టీడబ్ల్యుజేయూ 143 యూనియన్ ఆవిష్కరించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అన్ని వర్గాల ప్రజలు, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజీఎఫ్‌ఉ న్నారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ప్రెస్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్రెడ్డి, నాయకులు కక్కెర్ల అనిల్కుమార్, తాళ్లపల్లి వేణు, పబ్బు సతీశ్, కొన్నె దేవేందర్ రెడ్డి , బాణాల ధన్ రెడ్డి, సిద్ధూ, బాలసాని దేవేందర్ గౌడ్, వల్లాల వేణు, జన్నారపు వెంకటేష్, తాళ్ల శ్రీను, గట్టు రఘు, ఉస్కుల డేవిడ్, కొమునూరి రంజిత్, కందుకూరి రాజన్న, బండి కుమార స్వామి, నార్లగిరి మహేందర్, శ్రీనివాసరెడ్డి, హరీశ్, కందుకూరి మహేశ్, నల్లాల రాజిరెడ్డి, మౌటం శ్రీనివాస్, కొలుగూరి రాజు కుమార్, మహేశ్వర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

- నిర్వహిస్తున్న ఎల్కతుర్తి, కమిటీ సభ్యులు.

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని హనుమకొండ జిల్లా చింతగట్టు క్యాంపు పరిధిలోని భీమారం ఆదివారము రోజున విస్తృతంగా దైవ జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ సభ్యులు మాట్లాడుతూ. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకని. మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత. త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు.మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని,జీవాత్మ,ఆత్మ పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్, శ్రీరామోజు సతీష్ చారి, రాకేష్ , సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, అనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
26.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సైనిక దళాలు చూపిన పరాక్రమాన్ని, ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. దీనిని ప్రతిపాదించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని కొనియాడారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ సైనిక దళాలకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు, వారిని పెంచిపోషిస్తున్న వారికి గట్టి గుణపాఠం చెప్పినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో చేపట్టిన ఆపరేషన్ సిందూర్, జాతీయ కుల గణనపై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు జేపీ నడ్డా చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనికదళాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలను, పరాక్రమాన్ని ఈ సమావేశం ప్రశంసించినట్లు తెలిపారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం అందరికంటే ముందే చేసిన తీర్మానాన్ని దృష్టిలో ఉంచుకొని జాతీయ కులగణనపై తీర్మానం ఆమోదించాం. ప్రధాని మోదీ నిర్ణయాన్ని ప్రశంసించటంతోపాటు మద్దతు ఇవ్వాలని తీర్మానించాం. ఈ విషయాన్ని రాజకీయం చేయటం లేదని ఈ తీర్మానం ద్వారా స్పష్టంచేశాం. కానీ వంచిత, పీడిత, అణగారిన, దళితులు, వెనుకబడినవర్గాలను ప్రధాన స్రవంతిలోకి తేవటమే లక్ష్యం. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాలు ధైర్య సాహసాలు ప్రదర్శించాయని ప్రధాని మోదీ చెప్పారు. శరవేగంతో వికసిత్ భారత్ కోసం పనిచేయాలని, బలోపేతం కావటంతోపాటు సాధికారత సాధించటంపై దృష్టి సారించాలని ప్రధాని చెప్పారు.



# ఏబిఏపి అభివృద్ధి కృషి చేయాలి

- జోనల్ కార్యదర్శి ఇస్లావత్ నగేష్

**సూర్యాపేట,విశాలభారతి:**

అఖిల భారతీయ ధర్మ ప్రచార సభ సూర్యపేట జిల్లా శాఖ ద్వారా మరున్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమస్త అభివృద్ధికి పాల్పడాలని ఏబీఏపీ జోనల్ సెక్రెటరీ ఇస్లావత్ నగేష్ అన్నారు. ఏబీఏ పి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రంగు ముత్యం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అఖిల భారతీయ ధర్మ ప్రచార సభ ద్వారా శబరిమల దగ్గర నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలతో విరాళాలు అందించేందుకు సంస్థ ద్వారా కృషి చేయాలన్నారు. నారాయణ తోడు దగ్గర నిర్వహిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి ఆర్థికంగా సహకారం చేయాలన్నారు.

జులై 19, 20 తేదీలలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశానికి జిల్లా నుండి ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రంగు ముత్యం రాజు, ప్రధాన కార్యదర్శి కొత్తగట్టు యాదగిరి, కోశాధికారి మాశెట్టి నరేష్, మాజీ జాతీయ కార్యదర్శి వంకాయలపాడు శంకర్ చౌదరి జిల్లా కమిటీ సభ్యులు భూపతి శ్రీనివాస్ గౌడ్, తన్నీర్ వాసుదేవ్,రాఘవ, సత్యనారాయణ, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్.

**సూర్యాపేట, విశాలభారతి:**




భారత రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామాన్ని కాపాడుకుందామని, అందించిన హక్కులు స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం అందరికీ అందని ద్రాక్షగా పాలకులు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో సూర్యాపేట పట్టణ కమిటీ నాలుగో మహాసభ బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, దళితులు, బహుజనులు నేటికి రాజ్యంగా హక్కులు అందటం లేదని ఆవేదన వెలవచ్చారు. స్వేచ్ఛగా భావాలను వెలిబుచ్చితే అర్బన్ నక్సలైట్లు, దేశ ద్రోహి అంటున్నారని, ప్రభుత్వం దేశ ప్రజలతో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోయి తీవ్ర అల జడలు, పోరాటాలు నెలకొంటున్నయని అన్నారు. పహాల్గం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమాయక పౌరులు ఉసురు తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని మట్టి పెట్టడాన్ని సిపిఐ హర్షిస్తుందని, కానీ భారత్ అంతరంగా విషయాలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోకం చేసుకోవడానికి తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా మహాసభలో నిర్వహిస్తున్నామని, ఆగస్టు 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ లో పార్టీ రాష్ట్ర మహాసభలు, అలాగే పంజాబ్ రాజధాని చండీగర్లో జాతీయ మహాసభలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులు కేవిఎల్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మావోయిస్టు నేతలను ఎన్కౌంటర్ల పేరుతో చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, పెన్రా నవీన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రాతో చెరువులు కుంటలు నాళాల పరిరక్షణ

- ప్రభుత్వం చేపట్టే ఏ పథకమైనా పేదవాడికి లబ్ధి చేకూరుతుంది
- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైడ్రా చేపట్టే చెరువులు కుంటలు నాళాల పరిరక్షణ ఫలితాలు భవిష్యత్తరాలకు తప్పకుండా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ప్రభుత్వం చేపట్టే ఏపథకమైనా పేదవాడికి లబ్ధి చేకూరేలా ఉంటుందన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆదివారం రోజున నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి డివిజన్లో హస్మత్ పేట్ అంజయ్య నగర్ తదితర ప్రాంతాల్లో రమేష్ గారు కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇక్కడి బోయిన చెరువు సుందరి సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ పేరుతో స్థానికులకు రహదారి లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు రమేష్ గారికి మొరపెట్టుకున్నారు. దీంతో ఆయన ఇక్కడ పాదయాత్ర నిర్వహించారు. ఇక్కడ జరుగుతున్న చెరువు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించారు. దీనిపై అక్కడే సంబంధిత అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. చెరువు కట్ట సుందరీకారణ పనులను తమ స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఎప్పటినుంచో రహదారిగా ఉపయోగిస్తున్న ప్రాంతాన్ని మూసివేయవద్దని అలా చేయడంవల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ సమయంలో మేము ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమే అన్నారు. అభివృద్ధి పనులు జరిగేటప్పుడు పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించబోదన్నారు. హైడ్రా తీసుకుంటున్న చర్యల వల్ల నిజంగా పేదవారికి ఎలాంటి నష్టం జరగలేదన్నారు. రాజధాని నగరంలో చెరువులు కుంటలు నాలాల పరిరక్షణ ధ్యేయంగా హైడ్రా పనిచేస్తుందని దీని ఫలితాలు భవిష్యత్తులో తెలిసి వస్తాయన్నారు. దీనితో పాటు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలాల్లో ముందుగానే పూడికతీత పనులు చేపట్టి వరద నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలకు తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండగుల యాదగిరి, డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ యాదవ్, లక్ష్మయ్య, కనకరాజు యాదవ్, ఏ ఏం సి డైరెక్టర్ రాజేందర్, షహెన్షా, అంజద్, ఆనంద్, ఏ ఏం సి డైరెక్టర్ అస్లాం, మురళి గౌడ్, అశోక్, గౌస్, అక్రమ్, అంజి, సందీప్, అంకమ్మ రావు, రాములు, రమేష్, గోపాల్, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కాజీపేట ఏసీపికి టిఆర్ఆర్ఎస్ నేతల సన్మానం

**విశాలభారతి, ఎల్కతుర్తి:**

కాజీపేట ఏసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డి ని ఆదివారం టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీ ఆఫీసులో ఆయనకు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల అధికారిగా పింగిలి చక్కటి పేరు సంపాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసీపి మాట్లాడుతూ. ప్రతి ఒక్క రైతు జీలుగా విత్తనాలను రైతులు ఎందుకు పండించడం లేదని అన్నారు జీలుగా విత్తనాలను కూరగాయలు రైతులు పండించాలని తెలిపారు. రైతులు ఎందుకు అన్ని రకాల పంటలు పండించి రైతులు కూడా గౌరవంగా బ్రతకాలని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని. నకిలీ విత్తనాల సరఫరా పై దృష్టి పెట్టి పోలీసులకు సమాచారం తెలపాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్‌నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలింత మృతికి కారకులైన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరవత్ రవి

**కోదాడ, విశాలభారతి:**



కోదాడ పట్టణంలోని శ్రీ తిరుమల హాస్పిటల్ లో బాలింత జన్మనిచ్చిన తర్వాత మృతి చెందడం అంటే డాక్టర్ల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతుందని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరవత్ రవి ప్రశ్నించారు. శ్రీ తిరుమల హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే బాలింత మృతి చెందిందని మృతికి కారణమైన డాక్టర్ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి సంబంధిత డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకొని, హాస్పిటల్ వెంటనే సీజ్ చేయాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఇలాంటి అవంతరాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్లో తనిఖీలు నిర్వహించి వైద్యుల సర్టిఫికెట్లు పరిశీలించి, నకిలీ డాక్టర్ లపై, అర్హతలేని వైద్యులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారిగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మద్యపాన నిషేధంను సంపూర్ణంగా అమలు చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**కోదాడ, విశాలభారతి:**



ఆడపడుచుల పసుపు కుంకుమను తుడుపేస్తున్న కల్తీ మద్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా నిషేధించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. మునగాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విపరీతమైన మద్యం షాపులు, బెల్టు షాపుల వల్ల తెలుగింటి ఆడపడుచుల పసుపు కుంకుమలు చెరపబడుతున్నాయని, ఎంతోమంది చిన్న పిల్లలు తల్లిదండ్రులు లేక అనాథలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ గ్రామీణ వాతావరణంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అనుమతిని ఇచ్చారని, మండలానికి రెండు మూడు ఇవ్వడం వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసై కల్తీ మద్యం తాగుతూ ఎంతోమంది చనిపోయారని వారి పిల్లలు తల్లిదండ్రులు అనాథలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం షాపు వారు మైనర్లకి మద్యం అమ్మడం వలన ఆ మత్తులో ఆడపిల్లలను రేప్ చేసి కిరాతకంగా చంపుతున్నారని అన్నారు. మద్యం మత్తులో ఏం చేస్తున్నామో తెలియక ఆడపిల్లల జీవితాలను చరబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల యాక్సిడెంట్ కావడంతో ఎంతోమంది అనాథలుగా మారుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బిసి సంక్షేమ సంఘం, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలతో కలిసి సెక్రటేరియట్ ను ముట్టడి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరించారు.



# పూర్వ విద్యార్థుల 20 ఏళ్ల ఆత్మీయ కలయిక

**తొర్రూరు, విశాలభారతి:**

ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తొర్రూరు కేంద్రం లో సాహితి హైస్కూల్ లో చదువుకున్న 2005 2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరు లోని స్థానిక సెయింట్ సావియో స్కూల్స్ లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం,
26.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సాంబయ్య గుడి నిర్మాణానికి స్థల పరిశీలన



**ఆర్మూర్ ,విశాలభారతి;**

నందిపేట్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే సాంబయ్య గుడి కి కమిటీ సభ్యులు విడిసి సభ్యులు స్థల పరిశీలన చేశారు. మంగి రాములు మహారాజ్ కు కమిటీ సభ్యులు నిర్మాణం చేపట్టబోయే ఆలయం గురించి వివరించారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో మెలగాలని మంగి రాములు మహారాజ్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విడిసి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సాధనలో టిజేఎఫ్ కీలక భూమిక

- **టీజేఎఫ్ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్పల్లి, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సకారం అయ్యేవరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధ వర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కర చారి, ఆనంద్ రావు, బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి

**కీసర, విశాలభారతి:**



నాగారం మున్సిపాలిటీలో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి స్కూటీ TS 08 6364 పై వెళ్తున్న ఆది సురేష్ దంపతులపై తెగి పడిన విద్యుత్ వైర్లు నాగారం ఆర్ఎస్ నగర్ నుండి పై షోరూమ్ వద్ద ఉన్నా అది సురేష్ ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. బొడ్రాయి సమీపంలోకి రాగానే ఒక్కసారిగా వర్షం తాకిడికి విద్యుత్ వైర్లు తెగి స్కూటీ పై వెళ్తున్న మౌనిక పై పడింది.వెంటనే మౌనిక కాలు కింద పెట్టడంతో ముగ్గురికి విద్యుత్ షాక్ తగిలింది. అక్కడే ఉన్న స్థానికులు స్పందించి విద్యుత్ షాక్ కి గురైన సురేష్ కుటుంబాన్ని వెంటనే నాగారం విజయ్ హాస్పిటల్ కి తరలించారు. భార్య మౌనికకు తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు నగరంలోని అపోలో హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించారు. ఆదివారం అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతు మృతి చెందిన మౌనిక.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



# సిసి రోడ్లు ప్రారంభం

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలో ఆదివారం సిసి రోడ్లను ఏఎంసి డైరెక్టర్ పెంట ఇంద్రుడు ప్రారంభించారు. సీసీ రోడ్లకు ఎనర్జీ ఎస్ నిధులతో 25 లక్షల నిధులను మంజూరు కావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి వెల్మల్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ వెల్మల్ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిని విస్మరించారని పెంట ఇంద్రుడు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ రాజేందర్, కిషన్, సీనియర్ నాయకులు శ్రీధర్, సురేష్, మల్లేష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఆర్మూర్,విశాలభారతి.**

నందిపేట్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న నడుకుడా నరసయ్య కు ఆస్పత్రి ఖర్చులు నిమిత్తంరూ. 60 వేలు పెద్దోళ్ల బుచ్చమ్మ కు రూ.48వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కావడానికి కృషి చేసిన ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎడ్డి గారి నిఖిల్, జమీల్, మంతెన చిన్నయ్య, కాంతం చిన్నయ్య, ప్రభుదాస్, దశరథ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.





# రూ.20 లక్షల సొంత నిధులతో.. ఇంద్రేశం రోడ్డు మరమ్మతులు చేపట్టిన ఎమ్మెల్యే జీఎంఆర్

- **త్వరలోనే పూర్తిస్థాయి రహదారి నిర్మాణం**

**పటాన్ చెరు,విశాలభారతి**

ఇంద్రేశం దౌల్తాబాద్ రహదారి పూర్తిస్థాయి మరమ్మతుల కోసం త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఇంద్రేశం చౌరస్తా వద్ద పూర్తిస్థాయిలో ధ్వంసమైన రహదారిని ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. వర్షాకాలంలో వాహనాలు వెళ్లేందుకు.. ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటీవల తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే 20 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం చౌరస్తా వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చు గూడెం, పోచారంతో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి వరమ్మత్తులు చేపట్టారని, ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించగా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేవని తెలిపారు. తక్షణ మరమ్మతుల కోసం సొంత నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరోమారు ప్రభుత్వంతో చర్చించి పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ చేపట్టిన విధంగా ఇంద్రేశం నుండి పెద్దకంజర్ల వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు నర్సింలు, అంతిరెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేద మహిళ వివాహానికి లక్ష సాయం..**

అన్నా అంటే నేనున్నా..అంటూ నిరుపేద మహిళ వివాహానికి అండగా నిలిచారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గ పరిధిలోని ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ..ఎప్పటికప్పుడు తన దాతృత్వాన్ని చాటుకుంటూ మనసున్న మహారాజుగా ప్రజల గుండెల్లో నిలుస్తున్నారు ఎమ్మెల్యే జిఎంఆర్. తాజాగా..తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వాటర్ వర్క్స్ ఉద్యోగి మాణిక్యం ఇటీవల మృతి చెందారు. ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కావడంతో ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు పెళ్లి పత్రికను అందించారు. మాణిక్యంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్.. వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపీటీసీ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునుగోడు,విశాలభారతి:**

మునుగోడు మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హై స్కూల్ మునుగోడు 2001 2006 విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనాలు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరికి ఆత్మీయంగా పలకరించుకొని విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను చాలా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఆర్ ప్రధానోపాధ్యాయులు మాధగోని బిక్షం గౌడ్ చంద్రమౌళి ఉపాధ్యాయులు శివకుమార్, రాజు, మహేష్, వెంకన్న, ఉస్మాన్, రషీద్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశవరం మల్లేష్ చంద్రబాబు నాగరాజు బండారు భాస్కర్ శేఖర్ వెంకటేష్ రాజు విజయ్ గణేష్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలతో సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలి

- **మాదగోని నరేందర్ గౌడ్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**

**మునుగోడు, విశాలభారతి:**



రాష్ట్ర ప్రభుత్వం పార్టీ లతో సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి ఇందిరమ్మ ఇళ్లు పేరు తో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏర్పాటు చేస్తుకోని వారి ఇష్టం వచ్చిన ఒక్కొక్కరు 5 పేరు రాసుకొని నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా వారి ఇష్టం వచ్చిన పేర్లు రాపించుకోవడం జరిగినది కానీ అధికారులు ఏమాత్రం నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా వారు ఇచ్చిన పేర్లను మంజూరు చేస్తున్నారు కానీ రాజకీయ నాయకులతో కాకుండా వారు ఎవరైతే ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నారో నిజమైన లబ్ధిదారులు గుర్తించి ఇల్లు మంజూరు చేయాలని జాబితా గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అరులైన ప్రజలందరికీ ఇళ్ళు మంజూరు చేయాలని లేని ఎడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు



# చదరంగంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది

- **జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్.**

**సూర్యాపేట,విశాలభారతి:**

చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్11,17 విభాగాలలో బాలబాలికలకు చెస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల విజేతలకు షీల్డ్ లు, మెమెంటోలు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులు నేడు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి లోకమాన్య చారి, ద్వితీయ బహుమతి అఖిలేష్, తృతీయ బహుమతి శ్యాముల్, నాలుగో బహుమతి లక్ష్మీనరసింహ, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ఇందిర, ద్వితీయ బహుమతి అనంత లక్ష్మి, తృతీయ బహుమతి రమ్య గెలుపొందారు. అండర్11 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి దక్షిత్, ద్వితీయ బహుమతి జతిన్ రెడ్డి, తృతీయ బహుమతి దేవాన్ష్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సింధు సునన్య, ద్వితీయ బహుమతి ఆరాధ్య గెలుపొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీసాయి కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి,కోశాధికారి వెంకట మురళి, బాణాల వెంకటేశ్వర్లు, మాద రమేష్,ఎస్.మురళీ,బిక్షం, సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## దీపికను ఆడిపోసుకోవడం సరైనదేనా?

దీపిక పదుకొనే అకస్మాత్తుగా ప్రభాస్- సందీప్ వంగా `స్పిరిట్` నుంచి తప్పకోవడం చాలా విమర్శలకు తావిచ్చింది. సోషల్ మీడియాలో ఈ భామ చాలా పెద్ద నేరం చేసిందని ప్రచారం సాగుతోంది. దేశంలో ఎదురేలేని పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ నే కాదని అంటుందా? భారతదేశంలో మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియన్ డైరెక్టర్ సందీప్ వంగాకే అడ్డు చెబుతుందా? .. ప్రస్తుతం ఫిలింకారిడార్ లో కొనసాగుతున్న చర్చ ఇది. రోజుకు 6 గంటల పని, సెట్లో కొన్ని సౌకర్యాలు, తన స్టార్ డమ్ రేంజుకి తగ్గట్టు పారితోషికాన్ని దీపిక కోరిందని, తన నవజాత శిషువుతో సమయం గడపాలి గనుక, దర్శకుడు సందీప్ వంగా కండీషన్లకు కుదరదని దీపిక సూటిగా చెప్పేసి ప్రాజెక్ట్ నుంచి తప్పకుంది. అయితే ఇంత పెద్ద ప్రాజెక్టును వదులుకున్నందుకు చాలామంది దీపికను తప్పు పడుతున్నారు. సందీప్ వంగా మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గా తనను తాను నిరూపించుకున్న పాపులర్ డైరెక్టర్. అతడిని కాదనడం సరికాదని కూడా అభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎవరి కారణాలు వారికి ఉంటాయని కూడా మరో కోణంలో ఈ ఇన్సిడెంట్ ని కొందరు విశ్లేషిస్తున్నారు. కొన్ని నెలల క్రితమే జన్మించిన తన బిడ్డ కోసం సమయం కేటాయించడం ఏ కన్నతల్లికి అయినా చాలా తప్పనిసరి అవసరం. దానికి ఉన్న ప్రాధాన్యత ఇక దేనికీ ఉండదు. అలాగే ఇలాంటి కీలక సమయంలో తన టైమ్ ని ఇస్తోంది కాబట్టి దానికి తగ్గట్టు భారీగా పారితోషికాన్ని దీపిక డిమాండ్ చేసిందని ఒక సెక్షన్ విశ్లేషిస్తోంది. భారీ ప్రాజెక్ట్ కాబట్టి తన కాల్షీట్లు చాలా కేటాయించాల్సి రావడం కూడా తనకు పెద్ద సమస్యాత్మకం. అంతేకాదు దీపిక పదుకొనే ఇంతకుముందు కూడా ఓసారి ఇలానే ఓ ప్రాజెక్టు నుంచి వైదొలిగింది. ఆరు రోజుల చిత్రీకరణ తర్వాత తనకు ఒక అంతర్జాతీయ సినిమాలో ఆఫర్ రావడంతో ఆ ప్రాజెక్టు నుంచి నిర్ద్వంద్వంగా తప్పకుంది. దానికి కూడా చాలా విమర్శలు వచ్చాయి. ఈ రెండు సందర్భాలు ప్రత్యేకమైనవి. రెండు ప్రత్యేకమైన కారణాలు దీపికను కఠినంగా మార్చాయనేది స్పష్టంగా అర్థమవుతోంది. అయినా ఇవన్నీ ఆలోచించేందుకు నెటిజనులకు సమయం ఎక్కడిది? తనకంటూ ఒక బ్రాండ్ వేసుకుని పెద్ద స్టార్ గా ఉన్న దీపిక తనకు కావాల్సిన సౌకర్యాలను కోరుకోవడం తప్పు ఎలా అవుతుంది? అని ఆలోచించారా? పద్మావత్ నటిగా 600 కోట్ల వసూళ్లను సాధించిన ఘనత దీపికకు మాత్రమే ఉందని ఎవరైనా గ్రహించారా? అయినా ఒక అమ్మ స్థానంలో ఉండి, లేదా ఒక సక్సెస్ ఫుల్ అగ్ర హీరోయిన్ హోదాలో ఉండి దీని గురించి ఆలోచించేవారికే ఇది అర్థమవుతుంది.



## హాట్ షో క్యాష్ చేస్తుందా..?

మలయాళ పరిశ్రమ నుంచి వచ్చే భామలకు మిగతా సౌత్ భాషల్లో మంచి డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ భామలు అభినయానికి ప్రాధాన్యత ఇచ్చే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూ ఉంటారు. అందుకే అక్కడ ఏదైనా హీరోయిన్ క్లిక్ అయితే చాలు వెంటనే తెలుగు, తమిళ భాషల్లో ఛాన్స్ లు ఇస్తుంటారు. అలా మలయాళం నుంచి వచ్చిన ఎంతోమంది హీరోయిన్స్ తెలుగు, తమిళ్ లో సక్సెస్ ఫుల్ హీరోయిన్స్ గా రాణించారు. ఐతే అందరికీ అలాంటి బజ్ వస్తుందని చెప్పడం కష్టం. ముఖ్యంగా పాపులారిటీ వచ్చినా కథల ఎంపికల వల్ల ఆ క్రేజ్ తెచ్చుకోవడంలో వెనుకబడతారు.అలాంటి వారిలో చెప్పకుంటే ముందు వరుసలో ఉంటుంది వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ సినిమా టీజర్ తో నేషన్ మొత్తాన్ని తన కన్నుగీటి మాయలో పడేసింది అమ్మడు. ఆ సినిమా రిలీజ్ టైం లో ప్రియా క్రేజ్ ఒక రేంజ్ లో ఉంది. ఐతే సినిమాలో ఆమె సైడ్ హీరోయిన్ అవ్వడం అంచనాలను అందుకునేలా సినిమా లేకపోవడం వల్ల నిరాశపరిచింది. ఐతే ఆ క్రేజ్ తో తెలుగు ఆఫర్లు వచ్చినా అమ్మడు అప్పుడు కాదనేసింది. స్టార్ ఛాన్స్ ల కోసం ఎదురుచూసి వచ్చిన ఒకటి అర అవకాశాలు కాదనుకుంది. కట్ చేస్తే తెలుగు పరిశ్రమ అమ్మడికి లైట్ తీసుకుంది. ఆ తర్వాత మళ్లీ కొన్ని ఆఫర్లు రాగా వాటిని ఓకే చేసింది. నితిన్, తేజా సజ్జ లాంటి వారితో సినిమాలు చేసిన ప్రియా ప్రకాష్ ఆ సినిమాతో ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయింది. ఫైనల్ గా తెలుగులో ఆశించిన బ్రేక్ రాబట్టలేదు సరికదా అసలు ఆమెను పట్టించుకోలేదు. ఐతే ఇదే క్రమంలో తమిళ్ లో ప్రయత్నాలు చేస్తుంది అమ్మడు. రీసెంట్ గా అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ఆమె స్పెషల్ క్యామియో ఆడియన్స్ ని అలరించింది. ఇక రీమిక్స్ సాంగ్ కి డ్యాన్స్ చేసి అలరించింది అమ్మడు. ఆ సినిమా కూడా అజిత్ ఫ్యాన్స్ ని అలరించింది. సో హిట్ వైబ్ ని క్యాచ్ చేస్తూ అమ్మడు మరికొన్ని అవకాశాలు అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. ప్రియా ప్రకాష్ వారియర్ సినిమా ఆఫర్లు ఎలా ఉన్నా అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. కెరీర్ లో ఒక మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న అమ్మడు ప్రయత్నాలు మాత్రం ఆపట్లేదు. మరి అమ్మడికి అలాంటి ఛాన్స్ ఎవరిస్తారన్నది చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.